

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం

**Voice of the leader**

పుంగనూరులో చదువుకునే ముస్లిం విద్యార్థులపై హత్యాయత్నం కేసులు పెట్టి జైల్లో పెడతారా? ఇదేమి రాజకీయం పెద్దిరెడ్డి? సిగ్గనిపించడంలేదా జగన్ రెడ్డీ?



వాతావరణం 31° 24°~32° గాలిలో తేమ 86% పొడిగానే ఉంటుంది
గురు 32° శుక్ర 33° శని 33°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# ఖబడ్దార్!

## అక్రమ అరెస్ట్‌లపై చంద్రబాబు హెచ్చరిక

"చంద్రుడు ప్రశాంతతకు చిహ్నం. ఎప్పుడూ చల్లని వెన్నెల కురిపిస్తాడు. చంద్రబాబు నాయుడూ అంతే. తాను ప్రాణ సమానంగా భావించే కార్యకర్తలపై వేధింపులను సహించలేక పోయారు. ఒక్కసారిగా 'చంద్ర' నిప్పులు కురిపించసాగారు. దీంతో కార్యకర్తల్లో మనోస్థైర్యం పెరిగింది.

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం నడుస్తోంది. కొంతమంది పోలీసులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు. మా పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారు. ఖబడ్దార్. గుర్తుంచుకోండి. అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. పోలీసు కేసుల్లో అరెస్ట్ అయి పీలేరు సబ్ జైలులో వున్న పార్టీ కార్యకర్తలను చంద్రబాబు స్వయంగా పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి, కొంతమంది పోలీసులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగరోజు తమ పార్టీ కార్యకర్తలను బాధపెట్టిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలీసులలో 95 శాతం మంచివారే వున్నారని, కొంతమంది చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి రాక్షసానందం పొందటం సైకోల లక్షణమని అయనన్నారు. తమ కార్యకర్తలను అమ్మ, అక్క అని తిడుతూ హింసిస్తారా? నేను కూడా తిరిగి తిడితే ప్రజలు మీ ముఖాన ఉమ్మేస్తారని హెచ్చరించారు. ఇప్పటికే 50 మందికి పైగా ముస్లిం సోదరులపై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడ్డారని చెప్పారు. ముస్లిం యువకులను అరెస్ట్ చేసి, ఇతరుల పేర్లు చెప్పాలని హింసిస్తున్నారు అని ఆరోపించారు. ఖాకీ దుస్తులు వేసుకున్న వారు ఇంత దుర్మార్గంగా వ్యవహరించటం తానెప్పుడూ చూడలేదన్నారు. ఎంపీ రఘురామ కృష్ణంరాజును కొట్టినట్టుగా, అరెస్ట్ చేసిన వారిని కొట్టి, భయపెట్టి మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెడుతున్నారని చెప్పారు. తమను కొట్టినట్లు మెజిస్ట్రేట్ ఎదుట చెబితే కాల్చేస్తాం అని బెదిరిస్తున్నారని, పోలీసులకు ఆ హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. పుంగనూరులో చల్లా బాబు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వైసీపీ దొంగలు చింపివేస్తుంటే పోలీసులు గాడిదలు కాస్తున్నారా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వెళ్లిన దోటల్లా సెక్షన్ 30 పోలీసు యాక్ట్ పెడుతున్నారని చంద్రబాబు చెప్పారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

రాష్ట్రంలో రైతన్నలు సంతోషంగా లేరన్న చంద్రబాబు వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా?



| అవును | కాదు | చెప్పలేం |
| --- | --- | --- |
| 95% | 2% | 3% |

రేపటి ప్రశ్న : ప్రభుత్వం ఎస్సీలకు చెందిన 27 పథకాలు రద్దు చేసిందన్న టిడిపి వ్యాఖ్యలతో ఏకిభవిస్తారా?

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




## తెలుగుజాతిని వీడని ఎన్టీఆర్ స్మృతి

నందమూరి తారకరామారావు శతజయంతి సంవత్సరంలో వచ్చే వర్ధంతి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఎంతో ప్రత్యేకమైనది. ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారంతా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం టిడిపి ఆవిర్భావం నాటి పరిస్థితులు నెలకొని వున్నాయి. అప్పట్లో తెలుగుజాతికి గుర్తింపు, ఆత్మగౌరవం కరవయితే, ప్రస్తుతం తెలుగుజాతి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచివున్నది. రాష్ట్ర భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైంది. ఈ పరిణామాల నేపథ్యంలో టిడిపి ఆవిర్భావం నాటి స్ఫూర్తిని వాడవాడలా చాటాలనే ఉద్దేశంతో పార్టీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎన్టిఆర్‌కు ఘననివాళి అర్పించేందుకు తెలుగుజాతి సిద్ధమయింది.

రాష్ట్రీయం పేజీ 7



యువగళం పాదయాత్రకు నాయకుల మద్దతు

ప్రజావాణి పేజీ 9



గుంటూరులో ఆరోగ్యరథం

తెలంగాణ పేజీ 14



ఆసుపత్రులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: జ్యోత్స్న

ప్రత్యేకం పేజీ 15,16



మదిమదిలో సజీవంగా

చైతన్యరథం

https://www.telugudesam.org/



కేవలం ప్రతిపక్షాల్ని, ప్రజలు, బాధితుల వద్దకు వెళ్లకుండా నిరోధించడానికి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదు.

– కొండ్రు మురళి, మాజీ మంత్రి

# టిడిపి నేతల్ని జైల్లో పెట్టించడం దారుణం



- పెద్దిరెడ్డిది అధికార దుర్వినియోగం
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అక్రమ కేసులతో పండగ పూట పుంగనూరు టిడిపి నేతల్ని మంత్రి పెద్దిరెడ్డి జైలులో పెట్టించి పెద్ద తప్పు చేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన నిమ్మాడలో ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్షనేత పర్యటనను అడ్డుకోవడం అధికార దుర్వినియోగం అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి విపరీత పోకడల్ని డీజీపీ నివారించాలని సూచించారు. పండగపూట జైలులో ఉన్నవారి కుటుంబాల ఉసురు పెద్దిరెడ్డికి తగలక మానదన్నారు. బాధితుల పరామార్శకు వెళ్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనకు వ్యతిరేకంగా పెద్దిరెడ్డి బ్యానర్లు కట్టించడం, టిడిపి బ్యానర్లు చించడం మరో తప్పు అంటూ మండిపడ్డారు. ప్రతిపక్ష నేత పర్యటనకు వ్యతిరేకంగా పోలీసులపై ఒత్తిడి తెచ్చి సీఐ చేత 30 యాక్టు నోటీసు ఇప్పించడం అధికార దుర్వినియోగమే అవుతుందని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పోలీస్ యాక్టు 30 ఉన్నా యథేచ్ఛగా కోడి పందేలు, జూదాలు జరుగుతున్నయన్నారు. మరి ఇక్కడ పోలీస్ యాక్టు 30 ఏమైందని ప్రశ్నించారు.

## సదా.. స్మృతిలో...

విజ్ఞప్తి

### పాడేరులో ఈశ్వరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నేడు

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అధ్వ ర్యంలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించనున్నారు. పాడేరులో ఆమె ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన తర్వాత పాడేరు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేసి అదే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరంలో పాల్గొన నున్నారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

పండగ

### నేడు పాయకరావు పేటలో ఎన్టీఆర్ వర్ధంతి

పాయకరావుపేటలో ఈ నెల 18 బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించనున్నారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతిని పండుగలా చేసేందుకు పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం నుంచి ఏర్పాట్లు ప్రారంభించారు.

తెలుసుకోండి

### ప్రజలను ఇబ్బందులు పెట్టేందుకే జీఓ–1

ప్రజలను ఇబ్బందులకు పెట్టేందుకు బ్రిటీష్ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను నేటి ప్రభుత్వం అమల్లోకి తెచ్చి ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని హుకుంపేట మండలంలోని కరకపుట్టు గ్రామస్తులు ఆరోపించారు. ఈ సందర్భంగా కరకపుట్టు గ్రామంలో టిడిపి ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి శంకర్ నాయుడు గ్రామస్తులతో కలిసి భోగి మంటలు ఏర్పాటు చేసి జీఓ కాపీలను దహనం చేశారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పారిశ్రామిక వాడలో రక్తదానం

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్ టి రామారావు వర్ధంతి సందర్భంగా పారిశ్రామిక వాడలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు నూక అప్పల సూరనాయుడు(రాజు) ప్రకటనలో మంగళవారం తెలిపారు. జనవరి 18వ తేదీన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని ఆ తరువాత రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి టిడిపి శ్రేణులు రక్తదానం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

పిలుపు

### వర్ధంతిని విజయ వంతం చేయాలి

అలాగే జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు. ఆముదాలవలస నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యక్రమంలో పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.



### నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలం పూండి గోవిందపురంలో సంక్రాంతి సందర్భంగా మదర్ తెరిసా సేవా సంస్థ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పేద కుటుంబాలకు మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమము నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ పీహెచ్‌సీ చైర్మన్ పి. ఈశ్వర మాట్లాడుతూ, గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సంక్రాంతి కానుకలు ఇచ్చేవారని, నేడు పేదవారికి ఇచ్చే పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శిం చారు. గోవిందపురం పంచాయతీలో గల గోవిందపురం, సీతంపేట (మెట్ట పేట), గోనాలపాడు గ్రామాలలో నివసిస్తున్నటువంటి 50 పేద కుటుంబాలకు సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకులు, బియ్యం 10 కేజీలు, ఉల్లిపాయలు, పంచదార, బెల్లం, నూనె, బంగాళదుంపలతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు పుచ్చ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



LISTEN

విశాఖపట్నం నగరంలోని ఆర్.కె. బీచ్‌లో యువత, పిల్లలు, పెద్దలు రంగురంగుల గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. కనుమ రోజున ఏటా ఈ తరహా పోటీలు ఇక్కడ జరుగుతుంటాయి.

చైతన్యరథం

https://www.telugudesam.org/

భావ ప్రకటన స్వేచ్ఛను హరించే బ్రిటీష్ కాలంనాటి తుగ్లక్ జీవోలతో ప్రతిపక్షాలను ఏ మాత్రం అడ్డుకోలేరు. ఓటమి భయంతోనే జగన్ చీకటి జీవోలు జారీ చేయడం.

-వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యే



# కోర్టులు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా తీరు మారని ప్రభుత్వం

-భోగి మంటల్లో జీవో 1 కాపీ దగ్ధం
-సంక్రాంతి వేడుకల్లో ఆరిమిల్లి

తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నివాసం వద్ద సంక్రాంతి వేడుకను సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు, తణుకు నియోజకవర్గం ప్రజానీకానికి భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవిలంభిస్తున్న విధానపరమైన నిర్ణయాలపె కోర్టులు మొట్టికాయలు వేస్తున్న మొండి వైఖరితో బ్రిటీష్ కాలం నాటి జీవో నెంబర్-1 తీసుకురావడం కక్ష సాధింపు చర్యని ఈ సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలని నినాదాలు చేశారు.



LISTEN

ఆరిమిల్లి నివాసం వద్ద జరిగిన సంక్రాంతి వేడుకల్లో కలగర వెంకటకృష్ణ, పరిమి వెంకన్నబాబు, దొమ్మేటి వెంకట సుధాకర్, ఒమ్మి రాంబాబు, నల్ల భాస్కరరావు, షేక్ సురాసాహెబ్, దూ విక్రమ్, బోళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సైకో ప్రభుత్వం తీసుకువచ్చిన అక్రమ జీవోలు మంటల్లో వేయండి

సైకో ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్-1 కాపీలు, సైకో దిష్టి బొమ్మలు, టిడిపి నాయకులపై పెట్టిన పోలీసు కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను సంక్రాంతి భోగి మంటలో వేయాలని పశ్చిమగోదావరిజిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నియోజకవర్గ ఇన్చార్జిలు, గ్రామ వార్డులలో అన్ని కమిటీల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీల నాయకులందరూ భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు.

నిరసన

### చేపూరులో సంక్రాంతి సంబరాలు

తుని మండలం, చేపూరు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వ ర్యంలో కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుని టీడీపీ ఇంచార్జ్ యనమల కృష్ణుడు హాజరై విజేతలకు బహుమతులందించారు.

వివరిద్దాం

### ఇదేం ఖర్మ రాష్ట్రానికి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఆంధ్ర రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గోడ పత్రికను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బెజవాడ శివరాం ప్రసాద్, నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీ పద్మ,గ్రామ తెలుగుదేశ నాయకులు సురేష్, పామర్తి సాంబశివరావు, సింహాద్రి వెంకయ్య, కలపాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గడగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



LISTEN

తుని మండలం చేపూరులో జరిగిన సంక్రాంతి వేడుకల్లో తుని పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మళ్ల గణేష్, టీడీపీ కార్య కర్తలు, మహిళలు.

సంక్షిప్తం

సంహించం

### ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయి

సీఎం జగన్ సృష్టించిన చీకటి జీవో నెం.1 ప్రతులు చలికాచు కోవడానికి కూడా పనికి రావాని టీడీపీ మండలాధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ అన్నారు. పార్టీ నియోజక ఇన్‌చార్జి మద్దిపాటి వెంకట్రాజు ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగిమంటల్లో తగల బెట్టారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ భోగిమంట చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అణగదొక్కాలని చూస్తే ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయ న్నారు. జ్యేష్ట శ్రీధర్, భూరెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.

చేతకాని పాలన

### ప్రతిపక్షాలపై కక్ష సాధింపు కోసమే జీవో-1: నిమ్మల

సంక్రాంతి సంబరాల్లో తొలిరోజు భోగి పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. పాలకొల్లు 21వ వార్డు వెలమగూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామా నాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ భోగి మంటల్లో జీవో ప్రతులను వేసి దహనం చేశారు. ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికే చీకటి జీవో 1 రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వారు ధ్వజమెత్తారు.

ఉదారత

### సంక్రాంతి సంబరాల్లో దుస్తులు పంపిణీ

జిల్లాలోని బుట్టాయగూడెం మండలం, నూతిరామన్నపాలెం పంచాయతీ, చంద్రాయగుడెం, దొరమామిడి గ్రామపంచాయతీ గురుగుమిల్లి గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేం దుకు వచ్చిన నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసుసుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మొదటగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తరువాత గ్రామస్తులకు దుప్పట్లు, చీర జాకెట్, పంచి కండువా,పంపిణీ చేశారు.

చైతన్యరథం

రాష్ట్రం అతలాకుతలమవుతున్నా, అభివృద్ధి కనిపించకున్నా వైసిపి నాయకులు మాత్రం కోడి పందేలు, కేసినోలు అంటూ జూదాలపై ఆసక్తి చూపిస్తూ రూ.కోట్లు వెనకేసుకుంటున్నారు.

– రావి వెంకటేశ్వరరావు, టిడిపి గుడివాడ ఇన్‌చార్జి



https://www.telugudesam.org/

సంక్షిప్తం

అవగాహన

## 'రియల్ టైం స్ట్రాటజీ' అంశంపై నేడు అవగాహన

టిడిపి మంగళగిరి కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రానాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో చక్రాయపేట మండలం నాగుల గుట్ట పల్లి గ్రామంలో బుధవారం 'రియల్ టైం స్ట్రాటజీ' అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరుగుతుంది. వచ్చే ఎన్నికలకు పార్టీని బలోపేతం చేయాలనే అంశంపై నాయకులు ప్రసంగిస్తారు. బూతు ఇన్‌దార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జులు హాజరుకావాలని కోరారు.

చేరిక

## టిడిపిలో చేరిన విజయవాడ వైసిపి కార్యకర్తలు

ఎంపీ కేశినేని నాని ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలువురు వైసిపి కార్యకర్తలు మంగళవారం టిడిపిలో చేరారు. ఎంపీ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు రాజకీయంగా చైతన్యం కలిగినవారని, ఇక్కడ గెలిచిన పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం కోసం అందరూ కలిసి పని చేస్తున్నారన్నారు.

ఆగ్రహం

## సీఎం జగన్‌ది ఆస్కార్ స్థాయి నటన : జనసేన

వైసిపి నేతలపై జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమా వాళ్లు రంగులు వేసుకునేది బతకడం కోసం.. లక్షల మందిని బతికించడం కోసమన్నారు. వైసిపి వాళ్లు కోట్లమంది బతుకుల్ని నాశనం చేయడం కోసం రంగులు వేసుకోకుండా నటిస్తారని, ఏకంగా జీవిస్తారన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ దత్తపుత్రుడు జగన్ జీవించారని ఆయన విమర్శించారు.

# ఎత్తిపోతలు ఇక రైతుల నెత్తినే : సీఎం ఆదేశాలతో గందరగోళం

ఆవేదన

ఎత్తిపోతల పథకాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. 1997లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మహారాష్ట్ర, కర్ణాటక తరహాలో రైతు సంఘాలే సాగునీటి పథకాలను పర్యవేక్షించుకునేలా సాగునీటి యాజమాన్య సంఘాల వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. 2019లో జగన్ ఆ వ్యవస్థను ఉన్నపళంగా రద్దు చేశారు. గడిచిన మూడున్నరేళ్లలో ఎత్తిపోతల పథకాల కోసం నిధులు మంజూరు చేయలేదు. ఇప్పుడు.. రైతులే నీటి పథకాలను పరిరక్షించుకునే ఒక వ్యవస్థను అమలు చేయాలంటూ ఇటీవల చిన్నతరహా జల వనరుల శాఖకు సీఎం సూచించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందులో కీలకమైన నీటి పథకాల విద్యుత్ చార్జీల భారం ఎవరు మోస్తారన్న దానిపై స్పష్టత రాలేదు. ఆ భారం పూర్తిగా స్థానికంగా ఉన్న రైతుల నెత్తినే పడే ప్రమాదం ఉందని రైతు సంఘాలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. విద్యుత్ చార్జీలు, మరమ్మతుల వ్యయభారాన్ని పూర్తిగా రైతుల భుజంపైనే వేసే కార్యాచరణకు ప్రభుత్వం సిద్ధమవుతోందని రైతు సంఘాలు అంటున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని అన్ని ఎత్తిపోతల పథకాలు మూలనపడిన సంగతి తెలిసిందే.

ఆగ్రహం

### రైతుల్లో అయోమయం

ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా, రైతులే ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతలు చేపట్టాలంటూ సీఎం ఆదేశించడంతో అధికారుల్లో గందరగోళం, రైతుల్లో ఆందోళన మొదలయ్యాయి.



LISTEN

ప్రతిపక్షాలపై ప్రభుత్వం అవలంబిస్తున్న మోసపూరిత విధానాలను వ్యతిరేకిస్తూ గన్నవరంలోని టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో సంక్రాంతి నిరసన



LISTEN

అమరావతిని కాపాడాలంటూ రాజధాని రైతులు చేపట్టిన ఉద్యమం మంగళవారం 1127వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తుళ్లూరు వద్ద దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న రైతులు

కార్యక్రమం

## నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరుగుతాయి. కేంద్ర కార్యాలయంలో అధినేత చంద్రబాబునాయుడు హాజరవుతారు. తెలుగుజాతి గుండెచప్పుడు, నందమూరి తారకరామారావు 27వవర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 18వతేదీ ఉదయం 11గంటలకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పూలమాలవేసి నివాళులర్పిస్తారు. అనంతరం కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుతోపాటు పార్టీ ముఖ్యనేతలు హాజరవుతారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరాలతోపాటు అన్ని మండల కేంద్రాల్లో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించనున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ శ్రేణులంతా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా టీడీపీ అధిష్టానం పిలుపునిస్తోంది.



'టీడీపీ కార్యకర్తలు, నాయకులపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఇక చూస్తూ ఊరుకునేది లేదు. వారికి వీరసింహారెడ్డి సినిమా చూపిస్తాం.

– సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

రద్దు తప్పదు

డిమాండ్

## జీఓ నెం.1ను తక్షణమే రద్దు చేయాలి

దర్శిలోని సాయి నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెం. 1 రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భోగి మంటలలో జీఓ కాపీలు వేసి దగ్ధం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి బూజు పట్టిన చట్టాన్ని ప్రవేశ పెట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం సిగ్గుచేటని, జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అశ్రునివాళి

## టిడిపి నేత నాగేంద్రన్‌కు ఘనంగా నివాళి

సూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోలూరు గ్రామంలో సురేష్ నాయుడు అన్న సుంద్ర నాగేంద్రన్ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు చింతల సతీష్ చంద్ర, దొరవారిసత్రం మండల అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, నేతలు డి సుబ్రహ్మణ్యం, కమలాకర్ బాబు ఆయన మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విజ్ఞాపన

## తక్షణమే సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని రామకోటయ్య నగర్ లోని రాజరామిరెడ్డి నగర్ స్థానిక మహిళలు స్థానిక సమస్యలను అబ్దుల్ అజీజ్ దృష్టికి వచ్చారు. తమకు రహదారి అధ్వానంగా ఉందని ఈ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రస్తుత పాలకులు ఓట్ల కోసం వస్తున్నారని తర్వాత తమ సమస్యను పరిష్కరించడం లేదని వారు తెలిపారు.



LISTEN

నాయుడుపేట మండలంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.1 రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నకళ్లను భోగి మంటల్లో దహనం చేస్తున్న కె అశోక్ కుమార్ రెడ్డి తదితరులు

# ప్రాజెక్టుల్లో నీళ్లున్నా పొలాలకు చేరేదెప్పుడన్నా!

ఇదే ఖర్మ

మొన్నదాకా కురిసిన వర్షాలతో గండిపాళెం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఈ ఏడాది పూర్తి ఆయకట్టులో పంట పండించవచ్చని రైతులు భావించారు. అయితే కాలువల పరిస్థితి బాగా లేక వారి ఆశలు అడియాసలుగానే మారాయి. కుడికాలువ కింద ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో 5 వేల ఎకరాలు, ఎడమ కాలువ కింద వరికుంటపాడు మండలంలోని 11 వేల ఎకరాకలకు సాగునీరు అందించాల్సి ఉంది. కనియంపాడు, జడదేవి, చెరువులకు నీరందించే లింకు కెనాల్‌లు కంపచెట్లతో రూపురేఖల్లేకుండా పోయాయి. ఫలితంగా ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో 16 వేల ఎకరాలకు నీరందని పరిస్థితి. అసలే అధ్వానం ఆపై ఆక్రమణ ప్రాజెక్టు ఎడమ కాలువ కింద 5వ నంబరు కాలువ కొంత మేరకు మాత్రమే కాంక్రీటుతో నిర్మించారు. అక్కడి నుంచి చెరువులకు అనుసంధానించే కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది. కుడి, ఎడమ కాలువల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులు రూ.25 కోట్లతో కొంతమేర కాంక్రీట్ కాలువలను నిర్మించారు. దాంతో ఫలితం లేకుండా పోయింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వరికుంటపాడు చెరువు కాలువ ఆక్రమణకు గురవుతోంది. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ఎన్నాళ్లు

### ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం

ఐదోనంబరు కాలువ నుంచి చెరువులకు నీరు నింపితే పూర్తి ఆయకట్టు సాగవుతుంది. కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్నామని, పాలకులను అడుగుతు న్నామని, సాగునీరు లేక.. జీవించలేక భార్యాబిడ్డలను వదిలి వలస వెళ్లాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు.




LISTEN

గూడూరు టిడిపి కార్యాలయంలో జీఓ నెం.1 కాపీలను దహనం చేస్తున్న గూడూరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి డా॥ పాశిం సునీల్ కుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు

## ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

ఆంధ్రుల ఆరాధ్య దైవం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు మండల కేంద్రమైన దుత్తలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో జరగనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రత్నం, కంభం విజయరామిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ హాజరవుతారన్నారని ఆయన చెప్పారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అభివృద్ధి, అవినీతి, అర్థంలేని జీవోలు తప్ప ఈ వైసిపి ప్రభుత్వం సాధించిన ఘనత ఏమీ లేదు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరు.

– అమీర్‌బాబు, టిడిపి కడప నేత

## సంక్షిప్తం

చేరిక

### టిడిపిలో చేరిన మడకశిర వైసిపి నాయకులు

శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని ఆమీదాలాగొంది పంచాయతీ, హెచ్‌ఆర్ పాల్యం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఈరబెన్నప్ప, హనుమంతారాయప్ప మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శాసనమండలి మాజీ సభ్యుడు గుండుమల తిప్పేస్వామి వారికి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సెటైర్

### రాష్ట్రంలో జగన్ పాలనపై తీవ్ర వ్యతిరేకత

రాష్ట్రంలో జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత దావానంలా వ్యాపిస్తోందని టిడిపి తిరుపతి నాయకులు నరసింహ యాదవ్, సుగుణమ్మ, బొజ్జల సుధీర్, హేమలత అన్నారు. తిరుపతిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వైసిపి ఓడిపోవడం ఖాయమన్నారు. పజల్లో వెల్లువెత్తుతున్న ఆగ్రహ జ్వాలలు చూసి వైసిపి పునాదులు కదలి పోతున్నాయన్నారు. మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు భయాందోళనలకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు.

ఫైర్

### జీవో నెంబరు 1, అక్రమ కేసుల కాపీలు దహనం

టిడిపి ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగలో మంగళవారం జీవో నెంబరు 1, టిడిపి కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎం.సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, జీవోలు ఎన్ని తెచ్చినా టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఆపలేవన్నారు. ప్రతిపక్షాలను అడ్డుకోవాలనే అర్థంలేని పన్నాగాలకు ఆపుకోవాలన్నారు.



LISTEN

ప్రతిపక్షాలను అడ్డుకోవాలని తెచ్చిన చీకటి జీవో నెంబర్ 1, టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసుల కాపీలను మంటల్లో వేసి దహనం చేస్తున్న సత్యవేడు నియోజకవర్గంలోని బి.కండ్రిగ టిడిపి నాయకులు

విమర్శ

### మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యల్లో ఓటమి భయం ఉంది

పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయనలో నెలకొన్న భయాందోళనలకు అద్దం పడుతున్నాయని టిడిపి మదనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దొమ్మలపాటి రమేశ్ అన్నారు. మదనపల్లిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దిరెడ్డికి ఓటమి జ్వరం పట్టిందని, అందుకే పది రోజుల్లో 40 మంది టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. ఇలాంటి తప్పుడు కేసులకు భయపడబోమని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలను అడ్డుకునే చర్యలు మానుకోవాలని హితవు పలికారు.

# వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలన వల్లే రాష్ట్రంలో అన్నివర్గాల ఇబ్బందులు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి పెనుకొండ ఇన్‌చార్జి బీకే పార్థసారథి

వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళ వారం పెనుకొండ నియోజకవర్గంలో జరిగింది. పరిగి మండలం శ్రీరంగరాజు పల్లిలో టిడిపి నాయకులు పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పార్థసారథి మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని, రాష్ట్రాన్ని దోచుకొంటూ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నార న్నారు. నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలు ఆపేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా దిగజార్చి ప్రతి ఒక్కరూ ఇదేం ఖర్మ అనుకునే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని మండ పడ్డారు. సామాన్య ప్రజలు బతకడం కష్టమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికీ వెళ్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజలు వారి సమస్యలను ఏకరవు పెడుతున్నా రన్నారు. ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి తెలుగుదేశం పార్టీ తరపున పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## అండగా..

### టిడిపి కార్యకర్త మృతికి పరామర్శ

గత నెలలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సత్యనారాయణరెడ్డి కుటుంబాన్ని బీకే పార్థసారథి, టిడిపి నేతలు మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



LISTEN

మడకశిరలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

> యువగళం యాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని ప్రభుత్వం తెగ ప్రయత్నాలు చేస్తోంది. ఎన్ని చేసినా టీడీపి నాయకులు, కార్యకర్తలు యాత్రను విజయవంతం చేసి తీరుతారు.
>
> \- నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు రూపొందించిన టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీడీపి అధినేత చంద్రబాబు. నారావారి ఫొటోలతో దీనిని రూపొందించారు.

సంబరాలు

## శ్రీశైలంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

శ్రీశైల మహాక్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టే సంక్రాంతి, కనుమ పండుగకు బసవన్నకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి అమ్మవార్లకు నందివాహన సేవ, కైలాస వాహన సేవలు జరిపించి నట్లు ఈవో లవన్న చెప్పారు. భారతీయ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో ముగ్గుల ప్రాధాన్యతను వివరించారు. సంక్రాంతి పర్వదినాన ఆలయ దక్షిణ మాడవీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు భక్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. చెంచుల ఆరాధ్య దైవమైన ఆదిదంపతులకు బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించారు.

మరో షాక్

## విద్యుత్ వినియోగం మరింత భారం

**నెలనెలా ట్రూ అప్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశాలు దొడ్డిదారిన రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్**

చట్టసవరణ బిల్లు-2020కు పార్లమెంట్ ఆమోదం పొందకపోయినా దొడ్డిదారిలో భారాలు మోపుతోంది. ప్రతి నెల ట్రూఅప్ భారం ప్రజలపై మోపేందుకు కొత్త నిబంధనను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ మేరకు విద్యుత్ నిబంధన చట్టం-2005లోని నిబంధనలు మారుస్తూ కేంద్ర విద్యుత్‌మంత్రిత్వ శాఖ డిసెంబరు 29వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను తన వెబ్‌సైట్‌లో ఆలస్యంగా పొందుపరిచింది. ఈ నోటిఫికేషన్‌లో ట్రూ అప్ భారాన్ని నెలనెలా వసూలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ అడ్జస్ట్‌మెంట్ సర్‌చార్జ్ (ఎఫ్‌పిపిఎఎస్) పేరుతో దీనిని అమలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుతున్నట్లే ఇక కరెంట్ చార్జీలు నెలకోసారి పెరుగుతుందన్న మాట. ప్రస్తుతం డిస్కంలు మూడు నెలలకోసారి చేసిన ఖర్చు ఆదాయంలో రాకపోతే ట్రూఅప్ భారాలు వేసేందుకు అనుమతి ఇవ్వాలని ఇఆర్‌సికి ప్రతిపాదిస్తున్నాయి. డిస్కంల ప్రతిపాదనపై ఇఆర్‌సి బహిరంగ విచారణ నిర్వహించి ట్రూఅప్ భారం వేయాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకుంటుంది. ఇప్పటికే 2021-22 చివరి త్రైమాసికానికి సంబంధించిన ట్రూఅప్ భారం రూ.1,048కోట్లు ప్రస్తుతం ఎపిఇఆర్‌సి వద్ద పెండింగ్‌లో ఉంది. ఇప్పుడు బొగ్గు ధరలు, విద్యుత్ కొనుగోలు ధర, ట్రాన్స్‌మిషన్ ధరలు పెరిగిన ప్రతిసారీ వీటిని వసూలు చేసుకోవచ్చునని తెలిపింది. ఈ ట్రూప్ చార్జీలు ప్రజలపై మోపేందుకు విద్యుత్ నియంత్రణ మండలి (ఇఆర్‌సి)ని సంప్రదించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొంది. దీంతో ఇక నుంచి ప్రతి నెల వినియోగదారులకు తెలియకుండానే భారాలు పడనున్నాయి.డిస్కంకు చెందిన సీనియర్ అధికారి తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థలు విద్యుత్ నిల్వ ఉంచే విధానం(ఎనర్జీ స్టోరేజ్ సిస్టం) ఏర్పాటు చేసుకోవాలని కూడా కేంద్రం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

ఆదేశాలు

## ఆ మార్గదర్శకాలను పాటించండి

యూరప్‌లో అనుసరించే మార్గదర్శకాలను భారత్‌లో ఎందుకు పాటించడం లేదని మంగళవారం సుప్రీంకోర్టు గూగుల్‌ను ప్రశ్నించింది. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఉచితంగా యాప్‌లను ఇన్‌స్టాల్ చేసేందుకు యూరప్‌లో పాటించే మార్గదర్శకాలను భారత్‌లోనూ పాటిస్తారా అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ జె.బి.పార్థివాలాల ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణలో తెలపాలని ఆదేశించింది.




ఆవేదన

## ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య

ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐఎల్‌వో) హెచ్చరించింది. ఉపాధి, ఉద్యోగ రంగాలు 2023లో గణనీయంగా ప్రభావితం అవుతాయని ఐక్యరాజ్యసమితి కూడా కొద్దిరోజుల క్రితం ఒక నివేదిక విడుదల చేసింది. ఇదే అంశంపై ఐఎల్‌వో తాజాగా నివేదిక విడుదల చేయడం గమనార్హం. నిరుద్యోగ రేటు భారీగా పెరిగే అవకాశముందని, దేశాలు అప్రమత్తంగా ఉండాలని ఐఎల్‌వో నివేదిక అంచనా వేస్తోంది.

## యువగళం పాదయాత్రకు నాయకుల మద్దతు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన పాదయాత్ర సందడి మొదలైంది. పార్టీలోని అన్ని ప్రాంతాల నేతలు లోకేష్‌ను కలిసి పాదయాత్రకు తమ మద్దతు ప్రకటిస్తున్నారు. ఇందులో భాగంగా ఉండవల్లిలోని ఆయన నివాసంలో లోకేష్‌ను టిడిపి సీనియర్ నేతలు కలిశారు. కుప్పం నుంచి ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే యువగళం పాదయాత్రపై నేతలు చర్చించారు. మంగళవారం ఆయన్ను కలిసిన వారిలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మకాయల చినరాజప్ప, పిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ తదితరులు ఉన్నారు.



LISTEN

నారా లోకేష్‌ను కలిసి తమ మద్దతు తెలియజేస్తున్న టిడిపి నేతలు నిమ్మకాయల చినరాజప్ప తదితరులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1996



ఎన్టీఆర్ వర్ధంతి. సినిరంగంలో రారాజుగా వెలిగారు. టిడిపిని స్థాపించిన 9నెలలకే అధికారంలోకి వచ్చి రికార్డు నెలకొల్పారు.

40 వసంతాల తెలుగుదేశం


చైతన్యరథం

బుధవారం, 18 జనవరి 2023


1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు




## జగన్ మాట ఒకటి ఆచరణ మరొకటి

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే కరెంట్ వాడకం లెక్క కచ్చితంగా తెలుస్తుందంటూ సీఎం జగన్ తరచూ బహిరంగ సభల్లో చెప్పేవాళ్ళు. ఎనిమిదేళ్ల క్రితం కొనుగోలు చేసిన విద్యుత్ మీటర్లు కచ్చితమైన రీడింగ్ చూపిస్తున్నా, మరింత ఆధునిక వ్యవస్థ కావాలంటూ డిస్కంలు కొత్త పల్లవి ఎత్తుకున్నాయి. ఆ మీటర్ల స్థానంలో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు కొత్త మీటర్లు ఏర్పాటు చేస్తామని చెబుతున్నాయి. ఇందులో అవసరం, ప్రయోజనాలు, అస్మదీయులకు ఉండే స్వలాభం కూడా ఉందంటూ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జగన్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో 18.61 లక్షల వ్యవసాయం పంపుసెట్లకు మీటర్లు బిగించేందుకు సన్నద్ధమయ్యారు. గతంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు కేంద్ర సంస్థ వ్యవసాయ పంపుసెట్లకు ఈ ఐఎస్ఐ మార్కు గలిగిన మీటర్లను బిగించారు. తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు 20వేల వరకు మీటర్లను బిగించింది. అప్పట్లో ఇలా వ్యవసాయ పంపుసెట్లకు ఐఎస్ఐ మీటర్లు బిగించడం నేరమన్నట్లుగా అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ గగ్గోలు పెట్టారు. కానీ ఇప్పుడు ప్రతి పంపుసెట్టుకు మీటర్ బిగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పంపుసెట్లకు మీటర్ల వ్యవహారం విద్యుత్ శాఖ ను వివాదంలోకి నెడతోంది. మార్కెట్లో రూ 6 వేల లోపే దొరికే మీటర్ కు ఇంధన సంస్థ రూ 35 వేల వరకు చెల్లించేందుకు ఉబలాట పడటం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

## వైసిపి సర్కార్ కుచ్ఛితత్వ యోచన

జగనన్న శాశ్వత భూ హక్కు కార్యక్రమం భూమి నొక్కుడు కార్యక్రమంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాస్ పుస్తకాలపై ముందు వెనుక పేజీలతో పాటు లోపల పేజీల్లోనూ జగన్ తన ఫొటోలు ముద్రించికున్నారు. ఆ పుస్తకాలు ప్రజలకు అందాకా వారు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే ఆ పథకం ఆగిపోతుంది. అలాగే ఒక వేళ ప్రభుత్వం మారిన ఆ పథకం తప్పక రద్దవుతోందనేది సుస్పష్టం. అయితే ఈ మధ్యకాలంలో భూ యజమానులు తలరాతలు మారే ప్రమాదం లేకపోలేదు. ఇతరులు భూములపై హక్కులు కల్పించగానే వారు విక్రయించుకొని సొమ్ము చేసుకుంటే ఎవరిని అడిగే పరిస్థితి ఉండదు. అప్పుడు బాధితులు కోర్టులను ఆశ్రయించిన ప్రయోజనం ఉండదన్నది నిజం. అప్పుడు వారికి దేవుడే దిక్కు

## ఆశాజనకంగానే భారతీయ స్టాక్ మార్కెట్లు




చెరుకూరి కుటుంబరావు

ఐటీ దిగ్గజాల పనితీరు, ద్రవ్యోల్బణం తగ్గుతుందన్న అంచనాలు, ఆర్థిక సంవత్సరంలోని త్రైమాసిక ఫలితాలు స్థిరంగా ఉండటం, అంతర్జాతీయంగా అనుకూల పవనాలతో గత వారాంతంలో స్టాక్ మార్కెట్లు ఆశాజనకంగా ముగిశాయి. సెన్సెక్స్ 300 పాయింట్లు ఎగబాకి 60,261 కు చేరుకోవడం, నిఫ్టీ 100 పాయింట్లు సాధించి 17,957 పాయింట్లకు చేరుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ,స్మాల్ క్యాప్ సూచీలు ఒక శాతంలో మూడోవంతు దిగజారి 0.2 శాతం వృద్ధి చెందాయి. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే జనవరి నెలలో విదేశీ మదుపరులు వరుసగా 16వ సెషన్‌లోనూ 17 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులను చైనా, హాంకాంగ్, దక్షిణ కొరియా వంటి చౌకబారు మార్కెట్లకు తరలించాయి. అయితే జనవరిలో స్వదేశీ మదుపరులు 12,800 కోట్ల రూపాయలు పెట్టుబడులుగా పెట్టడంతో భారత స్టాక్ మార్కెట్లు నిలదొక్కుకున్నాయి.

డిసెంబర్ లో వినియోగదారుల ధరలు సూచిక 12 నెలల కనిష్టానికి అంటే 5.2 శాతానికి చేరుకున్నప్పటికీ రానున్న రోజుల్లో అది పుంజుకునే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ప్రకటించిన నేపథ్యంలో బడ్జెట్ సమావేశాల ముందునాటి అంచనాలను బట్టి మార్కెట్లోకి పెట్టుబడులు తరలివచ్చే అవకాశం ఉంది. నిఫ్టీ 18,500 పాయింట్లు వద్ద నిలకడగా నిలకడగా ఉంటే బడ్జెట్‌లో ఇచ్చే రాయితీలు నిర్ధారణ అవుతాయి. ఆర్థిక వ్యవస్థ బుడగ లాంటిది. అది ఐదు నుంచి పది రెట్లకు పెరగవచ్చు లేదా 50శాతం కనిష్టానికి పడిపోవచ్చు. స్టాక్ మార్కెట్ లో ఆశావహ దృక్పథంతో షేర్లు కొనేవారు, నిరాశ వాదంతో అమ్ముకునే వారి మధ్య నిరంతర పోరు జరుగుతూనే ఉంటుంది. స్టాక్ మార్కెట్ రంగంలో వచ్చే రెండు త్రైమాసికాలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి పరిణామాలు సంభవిస్తాయన్న దానిపై అది ఆధారపడి ఉంది. స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులు సహజం. అందుకు కారణాలు విశ్లేషించడమే కీలకం. తాము అనుకున్న కారణాలు సరైనవి అని భావిస్తే వాటికి కట్టుబడి ఉండటం ఉత్తమం. మార్కెట్ సంక్షోభంలో ఉన్నప్పుడు పరిస్థితిని బేరీజీ వేసుకోవడం ముఖ్యమైన అంశంగా భావించాలి. స్టాక్ మార్కెట్‌లో కష్టనష్టాలు అనివార్యమైనవే. పెట్టుబడిదారులందరూ ఇటువంటి వాటిని ఎదుర్కొంటూనే ఉంటారు. ముఖ్యంగా సంక్షోభ సమయంలో ఇది మామూలే. పెట్టుబడి పెట్టాలన్న సంకల్పం గట్టిదైతే దానికి కట్టుబడి వుండాలి.

WATCH

LISTEN

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రజావాణి



> అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారు. నోరెత్తి మాట్లాడేందుకు భయపడే పరిస్థితులు సృష్టించారు. సమస్యలు చర్చకు రాకుండా ప్రతిపక్షాన్ని ఇబ్బంది పెడుతున్నారు. అయినా మా కార్యక్రమాలను ఆపలేవు.
>
> \- పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### పారిశ్రామికంగా రాష్ట్రం అధోగతి: బోండా ఉమ

తన విధ్వంసకర పాలన అంతులేని అవినీతితో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, టీడీపీ పొలిట్ బ్యూరో బోండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. తన ముఖం చూసి ఏపీకి పరిశ్రమలు రావాలి. పారిశ్రామికవేత్తలు ఎవరూ పైసా పెట్టుబడి పెట్టరని, జగన్‌కు అర్థమైందని, అందుకే ప్రపంచ ప్రఖ్యాత దావోస్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో ఏపీ ప్రభుత్వం పాల్గొనలేదని ఆయన ఎద్దేవా చేశారు.
చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంలా ఉండేదని అన్నారు. దావోస్ వేదిక మొదలు ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించడానికి చంద్రబాబు చేసిన కృషి మాటల్లో చెప్పలేమని ఆయన అన్నారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా తలకిందులైందన్నారు.



### జగన్ పాలనలో దళితులకు ద్రోహం: నక్కా ఆనంద్‌బాబు

జగన్ తన పాలనలో దళితజాతికి చేసిన ద్రోహం వైసిపిలోని దళిత మంత్రులు ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు ప్రశ్నించారు. సబ్‌ప్లాన్ ఏమిటి, కేంద్ర గణాంకాల్లో అగ్రస్థానం ఏమిటని జ్ఞానం ముఖ్యమంత్రికి లేదు. కనీసం అధికారులకైనా ఉండాలి కదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ కార్పొరేషన్ రూ.7వేల కోట్లని నవరత్నాలకు మళ్లించారు. దానిపై హైకోర్టు చీవాట్లు పెట్టినా చీమకుట్టినట్లు కూడా లేదని పేర్కొన్నారు. 2003లోనే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్లించడానికి వీలులేదని హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి గుర్తుచేశారు. జగన్ 27 సంక్షేమ పథకాలను రద్దు చేశాడన్నారు.



### సంబరాల పేరుతో విష సంస్కృతి: గోరంట్ల

సంక్రాంతి సంబరాల పేరుతో జగన్ రాష్ట్రానికి విషసంస్కృతి తీసుకొచ్చారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. సంస్కృతి, సంప్రదాయాలకు నెలవైన రాష్ట్రాన్ని జగన్ జూదశాలగా మార్చేశాడని అన్నారు. జూదాలు, కోడిపందెలు, గుండాట ముసుగులో పేదల సంతోషానికి వెలకట్టి వైసిపి నేతలు కోట్లరూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఇవన్నీ నిషేదం అని చెప్పిందని అయితే వైసిపి నేతలు ఏన్నడూ లేని విధంగా గూడారాలు వేసి వీటిని నిర్వహించారని ఆయన అన్నారు. జీవో నెం 1, సెక్షన్ 30 అమలులో ఉంటే వేలాది మంది ఎలా గుమిగూడారో డిజిపి చెప్పాలని కోరారు.



### రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు: వంగలపూడి అనిత

రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలో మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని, ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ క్షేమంగా ఇంటికి వచ్చే పరిస్థితి లేదని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత రాష్ట్ర డీజీపికి రాసిన లేఖలో వివరించారు. అనంతపురం జిల్లాలో 2023 జనవరి 1నుంచి 16వ తేది వరకు సుమారు 17 మంది మహిళలు, యువతలు అదృశ్యం అయ్యారన్న వార్తలు ఆందోళనలు కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ఘటనలో రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు అద్దం పడుతున్నాయని స్పష్టం చేశారు. ఇంతవరకు డిజిపి లేదా ప్రభుత్వం ఈ ఘటనలతో ఎటువంటి ప్రకటన చేయక పోవడం బాధ్యతా రహిత్యమేనన్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకుంటే బాగుంటుందన్నారు.




# గుంటూరులో ఆరోగ్యరథం

**నేడు పశ్చిమ నియోజకవర్గానికి అందజేయనున్న ఉయ్యూరు శ్రీనివాస్**

ఒక ఎన్ ఆర్ ఐ సంకల్పం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపుతుంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు దార్శనికత ఫలితంగా విశ్వమంతా తెలుగువెలుగులు విరజిమ్మాయి. ఆ క్రమంలో అమెరికాలో మెరిసిన ఇక చిరుదివ్వెను తానని గర్వంగా చెప్పుకునే ఉయ్యూరు శ్రీనివాస్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ - యుఎస్ఏ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకోసం ఒక ఆరోగ్య రథాన్ని రూపొందించారు. ఒక వైద్యుడితో పాటు టెక్నీషియన్‌లు, సిబ్బంది ఈ ఆరోగ్యరథంలో అందుబాటులో వుంటారు. ప్రతిరోజూ ఈ రథం పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఒక్కొక్క ప్రాంతానికి వెళ్లి, అక్కడి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నది. దాదాపు రెండు వందల రకాల పరీక్షలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన వారికి మందులను సైతం ఉచితంగా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 18వ తేదీన గుంటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఈ ఆరోగ్య రథాన్ని అందజేయనున్నారు. వైద్యం అందని ద్రాక్ష పండులా మారుతున్న ప్రస్తుత తరుణంలో ఈ తరహా ఆరోగ్యరథం అందరికీ ఉపయుక్తంగా వుండగలదని భావిస్తున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఈ విధమైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావటం పట్ల ఉయ్యూరు శ్రీనివాస్ ను పలువురు అభినందిస్తున్నారు. తాను పుట్టి పెరిగి, విద్యాభ్యాసం చేసిన సొంత ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలనే తలంపుతో ఉయ్యూరు శ్రీనివాస్ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గుంటూరులో రెండు, హిందూపురంలో ఒకటి అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేయటం ద్వారా ఏడాదికాలంగా అన్నార్తుల ఆకలి తీరుస్తున్నారు. ఆ క్రమంలోనే తాజాగా అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఆరోగ్యరథాన్ని రూపొందించారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడుల ఆశయానికి అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పలువురు ప్రవాసులు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. వారిలో ఉయ్యూరు శ్రీనివాస్ ముందువరుసలో వున్నారని చెప్పవచ్చు.

# కొండలు పిండి చేస్తూ

## రూ. కోట్లు గడిస్తూ

### యథేచ్ఛగా



చిత్తూరు మండలంలో ప్రకృతి సంపదను యథేచ్ఛగా ధ్వంసం చేస్తున్నారు.. బాధ్యతగా వ్యవహరించాల్సిన ఓ ప్రజాప్రతినిధి సహకారంతోనే ఈ తంతు జరుగుతుండటంతో యంత్రాంగం మిన్నకుండిపోతోంది. ఫలితంగా రోజుకు లక్షలాది రూపాయల విలువైన ఖనిజ సంపద అక్రమంగా తరలుతోంది.. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోందని స్థానికులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినా అక్రమార్కులు బేఖాతరు చేస్తున్నారు.

చిత్తూరు మండలం తుమ్మిందలో ఎనిమిది నెలల కిందట స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు గ్రానైట్‌ను అక్రమంగా వెలికితీయడం ప్రారంభించారు. నియోజకవర్గంలోని కీలక ప్రజాప్రతినిధి అండదండలు ఉండటంతో ఆరు నెలల కిందట వరకూ ఆయన ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు సాగాయి. అనంతరం అధికార పార్టీకే చెందిన కొందరు ఈ విషయమై అభ్యంతరం వ్యక్తం చేయడం.. సదరు కీలక నేత దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి నిలుపుదల చేయించాలని డిమాండ్ చేయడంతో తాత్కాలికంగా తవ్వకాలు ఆగిపోయాయి. ఆ తర్వాత మరో ఇద్దరు రంగంలోకి దిగి అక్రమంగా ప్రకృతి సంపదను దోచేయడం మొదలుపెట్టారు. దీనిపై అధికార పార్టీలో అసంతృప్తి సెగలు రగలడంతో వారూ మైనింగ్‌ను నిలిపేశారు. కొన్ని రోజుల తర్వాత వీరెవరినీ కాదని కీలక ప్రజాప్రతినిధి తన సమీప బంధువుకు క్వారీని అప్పగించారు. నెల రోజులపాటు ఆయన విచ్చలవిడిగా గ్రానైట్ వెలికి తీసి రోజుకు రూ.లక్షల్లో ఆర్జించారు. ఇదే సమయం లో చిత్తూరు నగరానికి చెందిన ఓ కార్పొరేషన్ డైరెక్టర్ రంగ ప్రవేశం చేశారు. తనకు క్వారీ ఇవ్వాలని ఒత్తిడి చేసి చివరకు సాధించారు. వారం రోజుల క్రితం వరకూ సజావుగా సాగగా అనంతరం అంతకు ముందు పనులు చేసిన కీలక ప్రజాప్రతినిధి పేచీ పెట్టడంతో ప్రస్తుతానికి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

> చలికాలంలో బ్యాటరీ సమస్యలు ఎక్కువ. ముఖ్యంగా పాతరకం బ్యాటరీల్లో తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా ఫ్లూయిడ్లు చిక్కబడతాయి. పెట్రోల్, ఆయిళ్ల సరఫరాలో అవాంతరాలు ఏర్పడతాయి. బ్యాటరీ టెర్మినళ్లు తరచూ శుభ్రం చేస్తుండాలి.



హెల్ప్ డెస్క్

## ఎత్తు ఎక్కువగా కనిపించాలంటే ఇలా చేయండి

పొడవు తక్కువగా ఉన్నవారు ఎత్తుగా కనిపించాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఒకే రంగులో ఎంచుకునేటప్పుడు ఎంబ్రాయిడరీ, లేదా ఏదైనా స్పెషాలిటీ ఉన్న బ్లౌజ్ ఉంచుకుంటే మంచిది. కొంగును స్టెప్స్ పెట్టకుండా పైటను సింగిల్‌గా పిన్ చేస్తే కొంచెం పొడుగ్గా కనిపిస్తారు. ఎంబ్రాయిడరీతో ప్లెయిన్ ముదురు రంగులు బావుంటాయి. అదే రంగులో బ్లౌజ్, చేతులు పొడుగ్గా ఉంటే ఆకర్షణీయంగా ఉండడమే కాకుండా పొడుగ్గా కనిపిస్తారు. అయితే ఎంచుకున్న చీరలు పెద్ద అంచులతో కాకుండా చిన్నగా ఉండేలా చూసుకోండి. అయితే స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించినా మంచిదే. లేకపోయినా ఫుల్ హ్యాండ్స్ బ్లౌజ్ వేసుకోవచ్చు. పైట పొడుగ్గా వేసుకోవాలి. అలాగే కుచ్చిళ్లను నేలకు తగిలేలా పెట్టుకోవాలి.

## గులాబీ రంగులో 'కొత్త' కొత్తగా

కొత్త ఏడాది కొత్తగా కనిపించాలనుకునే వారికి లేత గులాబీ రంగు షిఫాన్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన ఫ్రాక్ ఇది. బాడీ పార్ట్‌లో రంగుదారాలు, పూసలతో అల్లిన పూలు, సీతాకోకచిలుకలు మగ్గం వర్క్ చేశారు. ఓపెన్ షోల్డర్స్‌ను నెక్ లైన్‌తో జతచేసి డోరీ పైపింగ్ చేశారు. గతేర్స్‌తో నెక్‌లైన్, షోల్డర్స్ హైలైట్ చేశారు. బాటమ్‌కు ఫ్రిల్స్ ఇచ్చి వైర్ పీకో చేయడంతో బౌన్సీ లుక్ వచ్చింది. ఫ్లేట్స్ ట్రెండీగా ఉన్నాయి. ఇది కాకుండా గోధుమ రంగు షిఫాన్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన ఫ్రాక్ ఇది. డబుల్ షేడ్ కోసం ముదురు రంగు డై చేశారు. బాడీ పార్ట్ హైలైట్ అయ్యేలా మగ్గం వర్క్‌లో ముత్యాలు పొదిగి.. అందమైన పక్షుల జంటను కూర్చారు. వీ నెక్, ఫుల్‌కట్ ట్రాన్స్‌పరెంట్ హ్యాండ్స్ ఇవ్వడం బావుంది. బాటమ్‌లో రెండు లేయర్లలో ఫ్రిల్స్, గతేర్స్‌తోపాటు వైర్ పీకో చేయడంతో వేవ్‌లుక్ వచ్చింది. చేతులకు సైతం ఫ్రిల్స్‌తో పట్టీలు ఇవ్వడంతో ట్యాస్టెలిష్‌గా అనిపిస్తున్నది.



# చదువు

జేఎన్‌వీ అధికారిక వైబ్‌సైట్
https://navodaya.gov.in/nvs/en/Home1
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

## యూకేలో మెడిసిన్ చదవాలంటే



యూకేలో మెడిసిన్ కోర్సు చదవాలంటే ఇంటర్మీడియట్ (బైపీసీ)లో అత్యుత్తమ ప్రతిభతో పాటు ఐఈఎల్‌టీఎస్ పరీక్షలో కనీసం 7 స్కోరు సాధించాలి. ఈ పరీక్షలో ఉన్న నాలుగు సెక్షన్లలో (రీడింగ్, రైటింగ్, స్పీకింగ్, లిజనింగ్) కనీసం 6.5 స్కోరు రావాలి. లేదా ఐబీ (ఇంటర్నేషనల్ బ్యాకలోరియట్) పరీక్షలో కనీసం 40 స్కోరు పొందాలి. కొన్ని మెడికల్ కాలేజీల్లో ప్రవేశానికి యూకే క్లినికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరి. ఈ టెస్ట్‌ని ఆన్‌లై న్‌లో నిర్వహిస్తారు. యూకే క్లినికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో వెర్బల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ రీజనింగ్, అబ్‌స్ట్రాక్ట్ రీజనింగ్, డెసిషన్ అనాలిసిస్, సిట్యుయేషనల్ జడ్జ్‌మెంటుల్లో ప్రశ్నలు ఉంటాయి. జర్మనీ విషయానికొస్తే ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభతో, ఇంగ్లిష్ ప్రావీణ్యంతో పాటు జర్మన్ భాషలో కూడా కొంత ప్రవేశం అవసరం. బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లపై మంచి పట్టు, మ్యాథ్స్ ప్రాథమికాంశాల పరిజ్ఞానం ఉండాలి. వీటితో పాటు కొన్ని యూనివర్సిటీలు ప్రత్యేక నియామక పద్ధతులను అనుసరిస్తాయి. విదేశీ యూనివర్సిటీల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవాలి. విశ్వవిద్యాలయాల ప్రామాణికత తెలుసుకోవడానికి ప్రపంచ ర్యాంకింగ్ వెబ్‌సైట్‌లను సందర్శించాలి. విదేశాల్లో కూడా పారా మెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మీరు పారా మెడికల్ కోర్సును ఏ దేశంలోని ఏ విశ్వవిద్యాలయంలో చేయాలనుకొంటున్నారో ఆ వర్సిటీ వెబ్‌సైట్‌కు వెళ్లి కావాల్సిన వివరాలను తెలుసుకోవాలంటున్నారు కెరియర్ కౌన్సెలర్.

హెల్ప్ డెస్క్

## నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలు

649 జవహర్ నవోదయ విద్యాలయ (జేఎన్‌వీ)ల్లో ఆరో తరగతి ప్రవేశాలకు సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష-2023 ప్రకటన వెలువడింది. ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణలో 9 జేఎన్‌వీలు ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్య అందిస్తారు. విద్యార్థి జవహర్ నవోదయ విద్యాలయం ఉన్న జిల్లాల్లో నివాసి అయివుండాలి. 2022-23 విద్యా సంవత్సరంలో ఆయా జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతుండాలి. 1.5.2011 నుంచి 30.4.2013 మధ్యలో జన్మించినవారై ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-01-2023, ప్రవేశ పరీక్ష తేదీ: 2023 ఏప్రిల్ 29
ఫలితాల వెల్లడి: 2023, జూన్

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రపంచంలో ఏది శాశ్వతం కాదని. కాలం ఎంతో శక్తివంతమైనది.ఎప్పటికీ అధికారంలో ఉంటారని ఎవరైనా అనుకుంటే అది జరిగే పని కాదన్నారు.

- క్రేజీవాల్. ఢిల్లీ సీఎం





# ప్రధాని నరేంద్ర మోదీ మానస పుత్రిక గంగా విలాస్ విహార్ నౌక

ప్రస్తుతం పవిత్ర గంగానదీ జలాల్లో విహరిస్తున్న గంగా విలాస్ విహార నౌక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మానస పుత్రిక. భారతదేశంలో మొట్టమొదటిసారిగా, ప్రపంచంలోనే సుదీర్ఘ దూరం ప్రయాణించే ఈ విహార నౌక రూపకల్పనలోని ప్రతి కోణంలోనూ నరేంద్ర మోడీ అభిరుచి. ఆశయం ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. భిన్నత్వంలో ఏకత్వం చాటే భారతదేశ చారిత్రక. ఆధ్యాత్మిక. సంస్కృతీ. సంప్రదాయాలను. ఆచార వ్యవహారాలను పర్యాటకులకు చాటి చెబుతాయి. అందుకే ఈ నౌకను ప్రారంభిస్తూ నరేంద్ర మోదీ భారతదేశం గురించి కేవలం వర్ణించి చెప్పలేము. దేశ వైభవాన్ని స్వయంగా ఆస్వాదించవలసిందే అన్నారు. భారతీయత హృదయ కవాటాలు అందరి కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి. అందుకే హృదయాంతరాలలోకి వెళ్లి భారతదేశ విశిష్టతను ప్రత్యేకతలను తెలుసుకోవాల్సి ఉంటుందన్న ప్రధాని మోదీ మాట దేశ ఔనత్యాన్ని చాటి చెబుతుంది. గంగా విలాస నౌక లోపట అద్దిన లేత ఎరుపు. నీలి. పసుపు వర్ణాలు పర్యాటకులకు మానసిక ఉల్లాసాన్ని. ప్రశాంతతను కలిగిస్తాయి. మూడంతస్తుల గంగా విలాస నౌక పయనం 3,200 కిలోమీటర్లు దేశంలోని 27 నదుల గుండా సాగి 50 పర్యాటక ప్రాంతాలను వారికి పరిచయం చేస్తుంది. వారణాసి నుంచి మొదలై అస్సాంలోని దిబ్రూఘడ్ వరకు సాగే ఈ ఆహ్లాదకర పర్యటనలో గంగ హారతి మొదలు బీహార్‌లోని విక్రమశిల యూని వర్సిటీ. పశ్చిమ బెంగాల్‌లోని కజిరింగా నేషనల్ పార్క్ పలు ప్రపంచ వారసత్వ ప్రాంతాలను ప్రయాణికులు తిలకిస్తారు.

స్నేహం

## రిపబ్లిక్ వేడుకలకు ఈజిప్ట్ అధ్యక్షునికి ఆహ్వానంపై హర్షం

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా తమ దేశ అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎల్‌సిసిని ఆహ్వానించడం పట్ల భారత్‌లో ఈజిప్ట్ రాయబారి వేల్ మహ్మద్ అవద్ హామద్ హర్షం ప్రకటించారు. ఇది రెండు దేశాల మధ్య మైత్రిబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. రెండు దేశాల మధ్య కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటుచేయగలదని ఆశాభావం వ్యక్తంచేశారు.



ఏకగ్రీవ నిర్ణయం

## జేపీ నడ్డా పదవి గడువు పొడిగింపు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం పొడిగించారు. 2024 జూన్ వరకు నడ్డా పదవీ కాలం పొడిగిస్తూ బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఏకగీవ్ర తీర్మానం చేశారు.బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు. ఎన్నికలకు సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించారు.ఎన్నికలపై రోడ్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు.



విషాదం

## జల్లికట్టు క్రీడలో అపశృతి

దక్షిణాదిలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే సంప్రదాయ క్రీడ జల్లికట్టు పోటీల్లో అపశృతి చోటు చేసుకుంది. ఈ మేరకు ఎద్దులతో నిర్వహించే జల్లికట్టు పోటీల్లో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రెండు వేర్వేరు సంఘటనల్లో నలుగురు మృతి చెందారు. ఆదివారం కర్ణాటకలో శివమొగ్గలో ఒక ప్రమాదం జరగగా, శనివారం షికారిపురలో మరో ప్రమాదం జరిగింది.

ఆచారం

## ఉత్సాహంగా సంప్రదాయ క్రీడ జల్లికట్టు ప్రారంభం



ఇక్కడి అలంగనల్లూర్‌లో ఎద్దులను మచ్చిక చేసుకునే క్రీడ 'జల్లికట్టు' మంగళవారం సంప్రదాయ క్రీడా ఉత్సాహంతో ప్రారంభమైంది. శక్తిమంతమైన యువకుల బృందం బలమైన ఎద్దులపై ఆధిపత్యం చెలాయించడానికి చేసిన ప్రయత్నాలు సాహసోపేతంగా నిలిచాయి. ఇసుక. ఎండుగడ్డితో నిండిన క్రీడా ప్రాంగణానికి ప్రవేశ ద్వారం అయిన 'వాడివాసల్' నుంచి ఎద్దులు ముందుకు దూకుతుండగా పక్కన ఉన్న మనుషులు మూపురం పట్టుకుని ఎద్దులను అదుపు చేయడానికి ప్రయత్నించారు. కొన్నిసార్లు టామర్లు గెలిచారు. అయితే ఎద్దులు అనేక సందర్భాల్లో వాటిని అధిగమించాయి. ఎద్దు లేదా మనిషి గెలిచినట్లయితే నిర్వాహకులు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లో ప్రకటించారు.

అప్రమత్తం

## కోర్టు వద్ద ఎదురు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్ బుద్గాం జిల్లాలోని కోర్టు కాంప్లెక్స్ సమీపంలో మంగళవారం భద్రతా సిబ్బందితో జరిగిన స్వల్పకాలిక ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారని పోలీసులు తెలిపారు. 'బుద్గామ్ గుండా ఉగ్రవాదుల కదలిక గురించి నిర్దిష్ట మాచారంతో ఆర్మీ. పోలీసుల ఉమ్మడి ప్రాంత ఆధిపత్య పార్టీ కోర్టు సముదాయం సమీపంలో ఒక అనుమానిత వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించింది. దీంతో ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. భద్రతాదళాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు తెలిపారు.


చైతన్యరథం

https://www.telugudesam.org/

శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలింది. ఇలాంటి దారుణ పరిస్థితుల నుంచి బయట పడాలంటే ఐఎంఎస్ మద్దతు పొందడం ఒక్కటే మార్గం.

-రణిల్ విక్రమ్ సింఘే, శ్రీలంక అధ్యక్షుడు






LISTEN

యువతను ఉగ్రవాద గ్రూపుల్లో చేర్చి వారిని హింస, రక్తపాతంతో కూడిన జీవితంలోకి నడిపించే అంతర్జాతీయ ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ మక్కీ

# అంతర్జాతీయ ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ మక్కీ: ఐరాస ప్రకటన

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) సోమవారం అర్ధరాత్రి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ మక్కీని ఐఎస్ఐఎల్ (దాయిష్), అల్-ఖైదా ఆంక్షల కమిటీ కింద ప్రపంచ ఉగ్రవాదిగా ప్రకటించింది. లష్కరే తోయిబా (ఎల్ఈటీ) చీఫ్ హాఫీజ్ సయీద్ బావమరిది. అతను ఐఎస్ఐ సాయంతో 26/11 ముంబై దాడులను ప్లాన్ చేసి అమలుపరిచాడు. మక్కీని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడంతో భారత్, అమెరికా వంటి దేశాలు విజయం సాధించినట్లుగా భావించవచ్చు. ఎందుకంటే మక్కీని ఉగ్రవాదిగా ప్రకటించేందుకు మొదట్లో చైనా ససేమిరా అన్నది. తరువాత తన పట్టును చైనా ఉపసంహరించు కోవడంలో భారత్, అమెరికా ఎంతో కృషిచేశాయి. చైనా వెనక్కి తగ్గడంతో మక్కీని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించే అవరోధాలు తొలగిపోయాయి. 2022 జూన్‌లో చైనా సాంకేతికంగా నిలుపుదల చేయడంతో భారతదేశం, అమెరికా సంయుక్తంగా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఉగ్రవాద నిర్మూలనకు కట్టుబడి ఉన్న విషయంపై అమెరికాను పాకిస్థాన్ తప్పుదారి పట్టించినా మక్కీపై రెండు మిలియన్ డాలర్ల బహుమతి ప్రకటించింది. 2010 నవంబర్‌లో అమెరికా అతన్ని ప్రత్యేకంగా గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. అతను ఉగ్రవాద సూత్రధారి. ఉగ్రవాదులతో సంబంధాలు, జమ్మూ కశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాల్లో శాంతిసుస్థిరతలకు ప్రతికూలంగా అతని కార్య కలాపాలు ప్రభావితం చేశాయి.

ప్రతిభ

## భారత సంతతి వైద్యుడికి సీడీసీలో కీలక పదవి

కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక సేవలు అందించడంతో పాటు వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడంలో ఎంతో కృషి చేసిన భారతీయ-అమెరికన్ డాక్టర్ నీరవ్ డి. షా యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ లో ప్రిన్సిపల్ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.



సంక్షిప్తం

## పాక్‌లో చట్టసభ్యులు సస్పెండ్

ఆస్తులు, అప్పుల వివరాలను సమర్పించనందుకు దేశవ్యాప్తంగా 271 మంది చట్టసభ సభ్యుల సభ్యత్వాన్ని పాకిస్థాన్ ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. పాక్‌లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31లోగా స్టేట్‌మెంట్‌లు దాఖలు చేయాలి.సభ్యులు తమ ఆర్థిక నివేదికలను 2022 జూన్ 30 నాటికి సంబంధించిన వివరాలు 2023 జనవరి 16లోగా సమర్పించాలని పాకి స్థాన్ ఎన్నికల సంఘం ఆదేశించింది. నివేదికలు సమర్పించకపోతే వారి సంబంధిత సభ్యత్వాలు నిలిపివేస్తారు.

## నేపాల్‌లో విమాన ప్రమాదం

నేపాల్‌లోని రిసార్ట్ సిటీ పోఖారాలో ప్రమాద స్థలం నుంచి 69 మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. మృతుల్లో, ఐదుగురు భారతీయులున్నారు. 72 మంది ప్రయాణికులున్న ఈ యెటి ఎయిర్‌లైన్స్ విమానం బ్లాక్ బాక్స్‌ను సోమవారం వెలికితీశారు. ఈ దుర్ఘటనతో సోమవారం జాతీయ సంతాప దినంగా నేపాల్ పాటించింది. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న 69 మందిలో 41 మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.



జర్మనీ రక్షణ మంత్రి క్రిస్టీన్ లాంబ్రెచ్ట్ రాజీనామా చేశారు. పదేపదే బహిరంగ తప్పిదాలు, ఉక్రెయిన్ యుద్ధంపై ఆమె ప్రతిస్పందన, ప్రభుత్వం నెమ్మదిగా సైనిక నిర్మాణాన్ని ప్రారంభించడంపై ఆమె విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె రాజీనామా చేశారు. ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ ప్రభుత్వంలో లాంబ్రెచ్ట్ అత్యున్నత స్థాయి సభ్యురాలు. ఆమె నిష్క్రమణ స్కోల్జ్ ప్రతిష్టకు దెబ్బ

శాంతికోసం

## అబేలో శాంతి పరిరక్షకుల నియామకం

భారత్‌కు చెందిన మహిళా శాంతి పరిరక్షకులను అబేలో నియమించడంపై ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక చీఫ్ సోమవారం స్వాగతించారు. మహిళా దళాలు అంటే సమర్థవంతమైన కార్యకలాపాలను నిర్వహిస్తారన్నారు. భారత్‌కు చెందిన మహిళా శాంతి పరిరక్షకులు అబేకి చేరుకున్నందుకు హర్షం ప్రకటించారు. అక్కడ వారు యూనిసెఫ్ సాయంతో శాంతి కోసం కృషిచేస్తారని పేర్కొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



"నన్ను సంగీత దర్శకుడిగా తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్ని దాటేలా చేయడంతోపాటు నా సంగీతాన్ని సుసంపన్నం చేసిన మార్గదర్శకులు కె.బాలచందర్, భరతన్, అర్జున్ సర్జా, మహేష్‌భట్‌లకు కృతజ్ఞతలు"

- ఎం.ఎం.కీరవాణి, సంగీత దర్శకుడు





**20** రష్మిక, సిద్ధార్థ్ మల్హోత్రా నటించిన మిషన్ మజ్నూ సినిమా జనవరి 20న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది.

### 'పుష్ప-2 కోసం ఎదురుచూస్తున్నా'

సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప రూ.360 కోట్లకు పైగా కలెక్షన్‌లు సాధించింది. ప్రస్తుతం పుష్ప సీక్వెల్ కోసం ఇండియా మొత్తం ఎదురు చూస్తుంది. కాగా రష్మిక తాజాగా ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయిందని, తను వచ్చే నెలలో షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు తెలిపింది. అంతేకాకుండా తాను పుష్ప-2 కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపింది. పుష్ప ఫస్ట్ పార్ట్ ఊహించదానికంటే ఎక్కువ విజయం సాధించడంతో చిత్రబృందం సెకండ్ పార్ట్ కోసం బాగా కష్టపడుతున్నారు. ఈ సారి తెలుగుతో పాటు హిందీ బెల్ట్‌పై కూడా చిత్ర యూనిట్ కన్నేసింది. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రీ సంస్థ నిర్మిస్తుంది.



### విజయ్ ఆంటోని ఆరోగ్యం నిలకడగా ఉంది : డాక్టర్లు

'బిచ్చగాడు-2' షూటింగ్‌లో విజయ్ ఆంటోని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సినిమా షూటింగ్ మలేషియాలో జరుగుతుంది. విజయ్ ప్రయాణిస్తున్న వాటర్ బోట్, పెద్ద పడవలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో విజయ్‌కు తీవ్రంగా గాయలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన క్షేమంగానే ఉన్నాడని, పెద్ద దెబ్బలు తగలలేదని డాక్టర్లు చెప్పారు. అంతేకాకుండా విజయ్ వేగంగా కోలుకుంటున్నాడని తెలిపారు. విజయ్ తొందరగా కోలుకోవాలని ఆయన అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. ఇక విజయ్ ఆంటోని ప్రస్తుతం వరుస సినిమాలను చేస్తున్నాడు. ఇప్పుడు ఆయన చేతిలో ఏడు సినిమాలున్నాయి.

## క్రీడలు

భారత్, న్యూజిలాండ్ మధ్య 2వ వన్డే మ్యాచ్ జనవరి 21న జరగనుంది.



### హనీట్రాప్‌లో బాబర్: ప్రైవేట్ వీడియోలు, ఫొటోలు లీక్

పాకిస్థాన్ బాబర్ అజామ్ హనీట్రాప్‌లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. సహచర క్రికెటర్ ప్రేయసికి లైంగిక సందేశాలు పంపించాడనే ప్రచారం జరుగుతోంది. ప్రైవేట్ వీడియోలు, ఫొటోలు, ఆడియో రికార్డింగ్స్, మహిళతో చేసిన చాటింగ్ స్క్రీన్ షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 'నాతో నువ్వు ఇలానే సెక్స్ చాటింగ్ చేస్తుంటే.. నీ ప్రియుడు జట్టు నుంచి ఎప్పటికీ బయటికి వెళ్లడు' అంటూ సదరు మహిళకు బాబర్ హామీ ఇచ్చినట్టు ఆరోపణలు వస్తున్నాయి.

**నేటి మ్యాచ్‌లు**

ఇండియా x న్యూజిలాండ్
(సా.1.30 నుంచి)

# భారత్-కివీస్ తొలి వన్డే నేడు రోహిత్ సేన రికార్డులు ఇవే

భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ నేడు హైదరాబాద్‌లో జరగనుంది. ఇప్పటి వరకు భారత్‌లో న్యూజిలాండ్‌పై టీమిండియాదే పైచేయిగా నిలిచింది. న్యూజిలాండ్ జట్టు చివరిసారిగా 2017లో వన్డే సిరీస్ కోసం భారత్‌కు వచ్చింది. ఈ సిరీస్‌లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు మరోసారి ఇరు జట్లు ముఖాముఖి తలపడనున్నాయి. భారత్‌లో ఇప్పటివరకు టీమిండియా, న్యూజిలాండ్ మధ్య మొత్తం 35 వన్డేలు జరగాయి. న్యూజిలాండ్ 8 మ్యాచ్‌ల్లో, టీమిండియా 26 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ రద్దయింది. సొంతగడ్డపై భారత్‌దే పైచేయిగా నిలిచింది. న్యూజిలాండ్ జట్టు చివరిసారిగా 2017లో భారత్‌లో వన్డే సిరీస్ ఆడింది. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో ఓటమి చెందింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో భారత్ ఇప్పటివరకు 6 వన్డేలు ఆడగా, మూడు మ్యాచ్‌లు గెలిచి, మూడు మ్యాచ్‌ల్లో ఓటమి చెందింది. ఇక్కడ జరిగిన తొలి మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా ఓటమి చవిచూసింది. రెండుసార్లు ఆస్ట్రేలియా చేతిలో, ఒకసారి దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయింది. కాగా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, శ్రీలంకలను భారత్ ఇక్కడ ఒకసారి ఓడించింది. ఈ మైదానంలో న్యూజిలాండ్ జట్టు తొలిసారి వన్డే ఆడనుంది. నేడు హైదరాబాద్‌లో భారత్-న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ తొలి మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్ రాయ్‌పూర్‌లో జనవరి 21న జరగనుంది.





ఎన్టీఆర్ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలి.

- కాసాని జ్ఞానేశ్వర్, టీటీడీపి అధ్యక్షులు

40 వసంతాల తెలుగుదేశం

# చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



తెలంగాణలో ఈ ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తొలి టిక్కెట్‌ను నాయీ బ్రాహ్మణులకు కేటాయించటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు చేరుకున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వారంతా క్షీరాభిషేకం చేశారు. ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ తమకు ఈవిధంగా గుర్తింపు ఇవ్వలేదని సంఘం నాయకులు పేర్కొన్నారు. టీడిపి ప్రభుత్వ హయాంలోనూ తమ కులస్తుల సంక్షేమానికి తోడ్పాటు అందించారని చెప్పారు. తమకు తగిన గుర్తింపును, గౌరవాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీ విజయానికి రాష్ట్రవ్యాప్తంగా వున్న నాయీ బ్రాహ్మణ కులస్తులు అందరూ కలసికట్టుగా కృషి చేయనున్నట్టు వారు వెల్లడించారు.



## ఆసుపత్రులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: జ్యోత్స్న

రాష్ట్రంలో ఆసుపత్రుల స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము ప్రభుత్వానికి వున్నదా? అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న ప్రశ్నించారు. బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డల బతుకులను ప్రభుత్వం ఆగమాగం చేస్తున్నదని ఆమె విమర్శించారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జ్యోత్స్న మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబనియంత్రణ ఆపరేషన్‌లు వికటించి నలుగురు ఆడబిడ్డలు మృతిచెందటం దారుణమన్నారు. దానిపై విచారణ ఏమైందని ఆమె ప్రశ్నించారు. జడ్చర్ల, మలక్ పేట సంఘటనలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పురిటిలోనే తల్లిని పోగొట్టుకున్న పిల్లలకు రాష్ట్రప్రభుత్వంలోని పెద్దలు ఏం సమాధానం చెబుతారన్నారు. ఆరోగ్యమంత్రికి ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకునే తీరికే లేకుండా పోయిందని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 622 గైనకాలజీ పోస్టులకుగాను 266మంది మాత్రమే వున్నారన్నారు. పిల్లల వైద్యులు 544కు గాను 321 పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. ప్రభుత్వ దవాఖానాలలో 3,766 డాక్టరు పోస్టులు ఖాళీగా వున్నాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మొత్తం 59,906 పోస్టులకుగాను 22,396 పోస్టులు ఖాళీగా వున్నాయని ఆమె వివరించారు.

## సంక్షిప్తం

### నివాళి

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో 18వ తేది ఉదయం 10 గంటలకు బ్లాక్ వన్ వద్దనున్న ఎన్‌టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాళి అర్పించనున్నారు.

### అన్నదానం

ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లేబర్ అడ్డాలో టీఎన్‌టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎబిఆర్ మోహన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.

### సన్మానం

టీటీడీపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను నాయీ బహ్మణ సేవా సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి కానుగుల శేఖర్, కానుగుల దశరథ్‌లు పాల్గొన్నారు.

### అమరజ్యోతి

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 18 వతేదీ హైదరాబాద్‌లో అమరజ్యోతి ర్యాలీ కార్యక్రమం జరుగనుంది. రసూల్‌పురాలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యతిథులుగా టీటీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, నందమూరి బాలకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు హాజరవుతున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.




LISTEN

చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు జనగాంలో నిర్మించిన అస్పత్రి శంఖుస్థాపన ఫలకాన్ని కనిపించకుండా చేసే ప్రయత్నాన్ని తిప్పికొట్టిన టీటీడిపి నాయకులు, కార్యకర్తలు

వైద్య శిబిరం

## ఎన్టీఆర్ ట్రస్ట్‌లో నేడు మెగా వైద్య, రక్తదాన శిబిరం



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌లో 18వ తేదీన పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. సంస్థ సీఈఓ కె రాజేంద్రకుమార్ ఈ విషయాన్ని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.

వర్ధంతి

## నేడు పరకాల నియోజకవర్గంలో ఎన్‌టీఆర్ వర్ధంతి

ఎన్‌టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా పరకాల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నోజు శ్రీనివాసచారి ఒక ప్రకటనలో తెలిపారు. సంగెం మండలం తిగారాజ్‌పల్లి గ్రామంలో ఎన్‌టీఆర్‌కు నివాళి అర్పించి అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



# మదిమదిలో సజీవంగా..

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి - టిడిపి హయాంలోనే బీసీ సాధికారిత
## - సంక్షేమానికి సరికొత్త భాష్యం -

ఎన్టీఆర్. తెలుగుజాతికి తారకమంత్రం. తెలుగుజాతి చరిత్రపై చెరగని పచ్చబొట్టు. ఆ మహనీయుడు దివికేగి 27 సంవత్సరాలు అయినా, తెలునాట మదిమదిలో ఆయన స్మృతి నేటికీ సజీవమే. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఒక ప్రభంజనం. దేశ రాజకీయాలకు దిక్సూచి. తెలుగుదేశం అనేది కేవలం అధికారం కోసం స్థాపించిన రాజకీయ పార్టీ కాదు. దేశంలోనే అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిన పార్టీ. తొలిసారిగా పేద, బడుగు, బలహీన వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించిన పార్టీ. పాలనను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన పార్టీ. తెలుగుభాష ఎంతో ప్రాచీనమైనా, తెలుగుజాతి పుట్టింది మాత్రం ఎన్టీఆర్‌తోనే. అప్పటివరకూ అది మదరాసీ పరదాలమాటున మగ్గిపోయింది. ఎన్టీఆర్ రాకతో తెలుగుజాతి ఆ పరదాల అడ్డుతొలగించుకొని వినీలాకాశం వైపు తలెత్తిచూసింది. అనంతరం చంద్రబాబునాయుడు హయాంలో ప్రపంచం ముందు రొమ్మువిరుచుకు నిలబడింది.



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చరిత్ర. ప్రత్యేకించి రాజకీయ పెత్తందారీ తనంలో మగ్గిపోతున్న వెనుకబడిన, అణగారిన వర్గాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించింది. ఆ కారణంతోనే ఆయా వర్గాలు నేటికీ తెలుగుదేశం పార్టీకి రక్షాకవచంగా, వెన్నుదన్నుగా వున్నాయి. సంక్షేమం అన్న పదానికి తెలుగుదేశం పార్టీ సరికొత్త భాష్యం చెప్పింది. నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు పేదప్రజానీకం హృదయాలలో సంక్షేమ ప్రదాతలుగా స్థానం సంపాదించుకున్నారు. ఎన్నికలలో ఓట్లు కురిపించే తాయిలంలా కాకుండా పేదల జీవన ప్రమాణాలు పెంచే దిశగా వారిరువురూ సంక్షేమానికి సరికొత్త దిశానిర్దేశం చేశారు. మాండలిక వ్యవస్థ ద్వారా పాలన ప్రజల ముంగిటకు చేర్చటం. ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించటం, రూ.2లకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, తెలుగు గ్రామీణ క్రాంతిపథం వంటి ఎన్నో కార్యక్రమాల అమలు ద్వారా అతిపెద్ద సామాజిక విప్లవానికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది. అప్పట్లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను తదనంతర పరిణామాలలో ప్రభుత్వాలు మారి రూపు మార్చుకున్నాయి.





దేశంలో మండల కమీషన్ సిఫార్సులు అమలులోకి రాకముందే వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుంది. ఫలితంగా వెనుకబడిన తరగతుల జనాభా అత్యధికంగా వుండే ఉత్తరాంధ్ర ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎంతోమంది నేటికీ ఉన్నతస్థానాలలో కొనసాగుతున్నారు. అదే సమయంలో స్థానిక సంస్థలలోనూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించటం ద్వారా ఎన్టీఆర్ వారికి రాజకీయ సాధికారిత కల్పించారు. పాలనలో భాగస్వాములను చేశారు. ఈ కారణంగా తెలుగుదేశంలో మరే ఇతర రాజకీయ పార్టీలలో లేనివిధంగా బీసీ నాయకత్వం ఆవిష్కృతం అయింది.

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో అమలవుతున్న ఎన్నో పథకాలకు 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ బీజం వేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో తెలుగు రాష్ట్రాలలో నూతన నాయకత్వం ఆవిష్కృతం అయింది. దేశంలో మరెక్కడా లేనివిధంగా నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీతోనే రాజకీయపు నడక సాగిస్తున్న నాయకులు ఎంతోమంది ఉన్నారు. పదవీకాంక్షతోనో లేదా మరే కారణంతోనో పూటకో పార్టీ మారుతున్న నాయకులు వున్న వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో ఏవిధమైన స్వార్థానికి తావులేకుండా, ప్రలోభాలు, వత్తిళ్లు, బెదిరింపులకు లొంగకుండా నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీతోనే మమేకం అయిన నాయకులు తెలుగుజాతికే గర్వకారణంగా నిలిచారు.





చైతన్యరథం

https://www.telugudesam.org/



"ఈ తెలుగుదేశం పార్టీ శ్రామికుడి చెమటలో నుంచి వచ్చింది. కార్మికుని కరిగిన కండల్లో నుంచి ఉద్భవించింది. రైతు కూలీల రక్తంలో నుంచి ఆవిర్భవించింది. నిరుపేదల కన్నీటి నుండి, కష్టజీవుల కంటి మంటల్లో నుంచి పుట్టింది ఈ తెలుగుదేశం పార్టీ. ఆశీర్వదించండి." అన్న నందమూరి తారక రామారావు నోటినుంచి పిడుగుల్లాంటి ఈ మాటలు వెలువడ్డాయి. తెలుగుజాతిని ఉర్రూతలూగించిన ఎన్టీఆర్ మాటలు నేటికీ తెలుగునాట ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా వాటిని మరోసారి గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వున్నది.

# మరణం దరిచేరని జననం

**ఎన్టీఆర్ పిలుపే ప్రభంజనం - చైతన్యరథంపై విరామం లేని ప్రచారం**

కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో 1923 వ సంవత్సరం మే 28వ తేదీన లక్ష్మయ్య చౌదరి, వెంకటరావమ్మ దంపతులకు ఎన్టీఆర్ జన్మించారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానం, ఆయా కుటుంబాలలో ఎదురయ్యే కష్టాలు అన్నింటినీ స్వయంగా అనుభవించిన ఎన్టీఆర్ కష్టించి పనిచేసి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతలే ప్రాణంగా నైతిక విలువలతో జీవనం సాగించారు. సినీ, రాజకీయ రంగాలలో తిరుగులేని రారాజుగా వెలుగొందారు. తెలుగు, తమిళ, హిందీ భాషలలో దాదాపు నాలుగొందల చిత్రాలలో నటించిన ఎన్టీఆర్ సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలకు ప్రాణం పోశారు. నిర్మాతగా, దర్శకునిగా పలు చిత్రాలు నిర్మించారు. 1942వ సంవత్సరంలో బసవరామతారకంను వివాహం చేసుకున్నారు. సినీ రంగంలో అగ్రస్థానంలో వెలుగొందుతున్న తరుణంలోనే తన అరవయ్యవ సంవత్సరంలో ప్రజాసేవ చేయాలనే తలంపుతో 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీ స్థాపించారు. పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల సమయంలోనే అధికార పీఠం అధిష్టించి చరిత్ర సృష్టించారు.

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే భావనతో 'తెలుగుదేశం పిలుస్తోంది, రా కదలిరా' అన్న పిలుతో యావత్ తెలుగుజాతి ఎన్టీఆర్ వెంట పరుగులు తీసింది. ఎన్టీఆర్ ప్రభంజనం ధాటికి సుదీర్ఘ చరిత్ర వున్న కాంగ్రెస్ పార్టీ పునాదులు కకావికలయ్యాయి. దేశ రాజకీయ యవనికపై తెలుగుజాతి కీర్తి బావుటా ప్రతిష్టితమయింది.



### ఏకైక పార్టీ

దేశంలో నాలుగు దశాబ్దాలుగా మనుగడ సాగిస్తున్న ఘనత డిఎంకె తర్వాత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. డిఎంకె 1967లో అధికారాన్ని చేజిక్కించుకుంటే, తెలుగుదేశం 1982లో అధికారంలోకి వచ్చింది. అయితే డిఎంకె అధికారం కోసం సుదీర్ఘకాలం పోరాడిన తర్వాతే, అది దక్కింది. తెలుగుదేశం పార్టీ నెలకొల్పిన కేవలం 9నెలల కాలంలో తొలి ప్రయత్నంలోనే అధికార పీఠం అధిష్టించింది. ప్రపంచంలో మరే రాజకీయ పార్టీకి ఈ ఘనత లేదు.






### కటిక నేలపై కూర్చొని

ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఏనాడూ హంగూ ఆర్భాటాలకూ పోలేదు. ఎంతో సాదా సీదాగా ప్రజల్లో ఒకరుగానే వ్యవహరించే వారు. 1988 వ సంవత్సరం డిసెంబరు 27వ తేదీన ఎన్టీఆర్ గుంటూరు వెళ్లారు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో దిగిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అక్కడే నేలపై కూర్చుని విలేకరుల సమావేశం నిర్వహించటం అప్పట్లో పెద్ద చర్చనీయాంశం అయింది. ఆ సమయంలో హెూం మంత్రిగా వున్న డాక్టర్ కోడెల శివప్రసాదరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీలు ఎన్టీఆర్ కు కుడి.ఎడమలుగా నేలపైనే కూర్చొని విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ లోని నిరాడంబరత్వానికి ఈ సంఘటనే నిదర్శనం.





### నిబద్ధతకు నిదర్శనం

శ్రమకు ప్రతీకగా వుండే ఖాకీ దుస్తుల్లో ఎన్టీఆర్ ప్రచారం ప్రారంభించారు. తన కుమారుడైన హరికృష్ణ రథసారథిగా చైతన్యరథంపై ఎన్టీఆర్ ఊరూ వాడా తిరుగుతూ నిర్విరామంగా ప్రచారం చేశారు. ప్రచారం జరిగినన్నాళ్లు చైతన్యరథమే ఎన్టీఆర్ ఆవాసం. రహదారి పక్కనే స్నానం చేసేవారు. చెట్ల నీడన సేద దీరుతూ ప్రజలతో మమేకం అయ్యారు. ప్రచార సమయంలో ఎన్టీఆర్ కుమారులలో ఒకరికి వివాహం నిశ్చయమైంది. అంతటి ముఖ్య కార్యక్రమానికి సైతం ఎన్టీఆర్ వెళ్ళలేదు. చివరకు ఎన్టీఆర్‌కు కాబోయే కోడలును ఆయన వున్న ప్రదేశానికే తీసుకెళ్ళి చూపించారు. ప్రజాసేవ పట్ల ఎన్టీఆర్‌కు వున్న నిబద్ధతకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? ధృఢ సంకల్పం, మొక్కవోని పట్టుదలతో ఎన్టీఆర్ తాననుకున్న లక్ష్యాన్ని సాధించారు.

### తొలి ముఖ్యమంత్రి

లక్షలాది మంది ప్రజల సమక్షంలో బహిరంగంగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీరామారావుకే దక్కుతుంది. 1983 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన ఎన్టీఆర్, జనవరి 9వ తేదీన హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో లక్షలాదిమంది సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పాటు చేశారు. ఆ కేబినెట్‌లో బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించటం ద్వారా సామాజిక న్యాయాన్ని ఆచరణాత్మకంగా చూపారు.



